క్లుప్తంగా

క్రిస్మస్ వేడుకలకు రావాలని ఆహ్వానం



ఎంపీని ఆహ్వానిస్తున్న సురేష్‌నాయక్

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురం లోని మోషి బెతస్థ ప్రార్థనా మందిరంలో బుధవారం జరిగే క్రిస్మస్ వేడుకలకు హాజరు కావాలని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డికి కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆదివారం ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కె.శేషురెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు



కిషన్‌రెడ్డితో నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో బీజేపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్‌ప్రతాప్, దొంగల సత్యనారాయణ, జిల్లాలో పార్టీ సంస్థాగత ఎన్నికలతో పాటు బూత్ కమిటీ ఎన్నికల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ శీలం పాపారావు, వన్‌టౌన్ జనరల్ సెక్రటరీ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌పై ప్రత్యేక దృష్టి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వరదారెడ్డి తదితరులు

ఖమ్మం సహకారనగర్: విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేలా తమ విద్యాసంస్థలు నిరంతరం కృషి చేస్తుంటాయని ఎస్‌ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఏ.వరదారెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎస్‌ఆర్ జూనియర్ కళాశాలలో విజనరీ లీడర్‌షిప్, ప్రపంచ స్థాయి అవకాశాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌ఆర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అర్చన రెడ్డి, అడ్మిషన్స్ డైరెక్టర్ టి.శేషగిరిరావు, డైరెక్టర్ అనితారెడ్డి, రామ్ రఘోత్తమ్ దేశ్‌ముఖ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చదరంగం పోటీలు

రఘునాథపాలెం: కలెక్టరేట్ ఎదుట ఉన్న కెడర్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆదివారం చదరంగం పోటీలను నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ ఆర్.పార్వతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ చెస్ శిక్షకులు సుబ్బారావు, వివిధ పాఠశాలల బాధ్యులు అసిమా, ఉషశ్రీ, చెస్ శిక్షకులు హుస్సేన్, లావణ్య, అమర్, రజిని, ఉమ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పుష్ప 2
వినోద	ముఫాసా
సాయిరాం	విడుదల పార్ట్ 2
ఆదిత్య	పుష్ప 2
శ్రీనివాస	బచ్చలమల్లి
సినీ గెలాక్సీ	యూఐ

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	4
వంకాయ	38		20
బెండకాయ	28	పాలకూర	4
పచ్చిమిర్చి	28		20
కాకర	38	చుక్కకూర	4
బోడ కాకర	120		20
బీర	54	తోటకూర	4
దొండ	60		20
పొట్లకాయ	38	గోంగూర	4
చిక్కుడు	88		20
గోరుచిక్కుడు	48	మెంతికూర	4
క్యాబేజీ	28		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	34		30
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	34		20
క్యాప్సికం	68	-ఖమ్మం వ్యవసాయం	

భవిత మారేలాలేదు..!

భవిత కేంద్రాలకు భవనాలు కరువు

- ఖమ్మం అర్బన్, రూరల్‌లో అదే పరిస్థితి
- రెండు కేంద్రాలూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహణ



ఖమ్మం గుట్టలబజార్ పాఠశాలలో నిర్వహిస్తున్న అర్బన్ భవిత కేంద్రం



నయాబజార్ పాఠశాలలో ఉన్న రూరల్ కేంద్రం

ఖమ్మం సహకార్ నగర్: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు, మానసిక పరిస్థితి సరిగా లేని వారికి సైతం విద్య అవకాశాలు కల్పించేందుకు భవిత కేంద్రాలను ఏర్పాటు చేసింది. మండలానికి ఒక భవిత కేంద్రం చొప్పున ఏర్పాటుచేయగా జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో ఉన్న కేంద్రానికి భవనం లేకపోగా, ఖమ్మం రూరల్ మండలం సంబంధించిన భవిత కేంద్రం ఖమ్మం నగరంలో నిర్వహిస్తున్నారు.

ఖమ్మానికి భవనం లేదు

ఖమ్మంఅర్బన్ మండలం సంబంధించి నగరంలోని గుట్టలబజార్ ప్రభుత్వ పాఠశాలలో భవిత కేంద్రం నిర్వహిస్తుండగా ఈ కేంద్రంకు భవనం లేదు అదే విధంగా రూరల్ మండలానికి సంబంధించి రూరల్ మండలంలో భవిత కేంద్రం ఉండాల్సి ఉండగా ఎక్కడా భవనం అందుబాటులో లేకపోవడంతో నగరంలోని నయాబజార్ పాఠశాల ఉన్న ఓ గదిలో ఈ భవిత కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఒక కేంద్రంలో సుమారు పదిమంది వరకు విద్యార్థులు ఉండగా వారికి సైతం పాఠశాల విద్యపై అవగాహన కల్పించాలి. వారికి కూడా ఎంతో కొంత మానసిక పరిణితి వచ్చేలా పలు అంశాలపై శిక్షణను ఇస్తూ మానసిక పరిపక్వతను పెంచాల్సి ఉంటుంది. అయితే భవనాల కొరత కారణంగా స్థానికంగా ఈ కేంద్రాలను నిర్వహించలేని పరిస్థితి ఉంది. ఖమ్మంరూరల్ మండలానికి సంబంధించి ఖమ్మం నగరంలో కేంద్రం నిర్వహణ ఉండటంతో అక్కడి నుంచి పిల్లలను ఇక్కడికి తీసుకురాలేకపోతున్నారు. ఎక్కడి కేంద్రాలను అక్కడే నిర్వహిస్తే మానసిక దివ్యాంగులకు కొంత ఉపయోగకరంగా ఉంటుంది. ఖమ్మంరూరల్, ఖమ్మంఅర్బన్ ప్రాంతాలకు సంబంధించిన భవనాలను ఆయా ప్రాంతాల్లోనే నిర్మించాలని మానసిక దివ్యాంగుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం..



భవిత కేంద్రాల నిర్వహణకు ఖమ్మంఅర్బన్, ఖమ్మంరూరల్ మండలాలకు సంబంధించి సమస్య ఉన్న మాట వాస్తవమే. ఖమ్మంరూరల్ మండలానికి సంబంధించిన భవిత కేంద్రం నయాబజార్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నారు. ఖమ్మంఅర్బన్ మండలానికి సంబంధించి గుట్టల బజార్ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ రెండు అంశాలకు సంబంధించిన సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఈ సమస్యను పరిష్కరించేలా చూస్తాం.

– సోమశేఖరశర్మ, జిల్లా విద్యాశాఖాధికారి, ఖమ్మం

కరుణకు ప్రతిరూపం జీసస్



కేక్ తినిపించుకుంటున్న నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: జీసస్ క్రీస్తు అంటే జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపమని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్ అన్నారు. ఆదివారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డిభవన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్పొరేటర్లు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, రబ్బానీ, దొబ్బల సౌజన్య,పేరం యశ్వంత్, సయ్యద్ గౌస్, విప్లవ్‌కుమార్, బాణాల లక్ష్మణ్, సత్యం, ముక్రం, జానీ పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మంవన్‌టౌన్: పితృవియోగంతో బాధపడుతున్న సీనియర్ న్యాయవాది స్వామి రమేష్‌ను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిలు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా స్వామి రమేష్ తండ్రి గురునాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ కుమారుడు కుశల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా అతని ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు సాధు రమేష్‌రెడ్డి, కమర్తపు మురళీ, లకావత్ సైదులు, సీపీఎం నాయకుడు వై.విక్రం తదితరులు ఉన్నారు.

తుమ్మలను కలిసిన కార్పొరేటర్

ఖమ్మంవన్‌టౌన్: ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నగర కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి మొక్కను అందించారు. మేయర్ నీరజ, డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, సాధు రమేష్‌రెడ్డి, పాలెపు వెంకటరమణ, షేక్ రజ్జీ, బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడి



పూజలు చేస్తున్న మాలధారులు

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని శ్రీ ఉత్తరేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు కొడవటిగంటి శివయ్య ఆధ్వర్యంలో ఇరుముడి ధరించి శబరిమలైకు బయలుదేరారు. మాలధారులు పాలడుగు పూర్ణచందర్, కె.అఖిల్‌శర్మ, కె.హసినీ, జిల్లా బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు కాసాని నాగేశ్వరరావు, వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: మాజీ కార్పొరేటర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వడ్డెబోయిన నరసింహారావు జన్మదినం సందర్భంగా ఆదివారం 25వ డివిజన్ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాజీపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, కంబాక్స్ బాక్సులు అందజేశారు. డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగెళ్లి రాధాకృష్ణ, నాయకులు శ్రీనివాస్, వడ్డేబోయిన శంకర్, రాకుండేకృష్ణ, కాజా, శ్రీను, రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, ఏరువాక కృష్ణమూర్తి, వెంకన్న, మార్కంపూడి నాగభూషణం, నరేష్, బొడ్డు మధు, రవి పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి, పొంగులేటి చిత్రపటాలకు పాలాభిషేకం

నేలకొండపల్లి: భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి నూతన రెవెన్యూ చట్టం తీసుకొచ్చినందుకు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, నాయకులు పాల్గొన్నారు.

నివాళి



ఖమ్మం మామిళ్లగూడెం: నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావుతోపాటు కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ భవనంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాల మహానాడు జిల్లా కన్వీనర్ గుంటేటి వీరభద్రం, గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్, నేతలు కొరివి దయానంద్, కొట్టే సుధాకర్, గుమ్మడి కనకరాజు, దాసరి శ్రీనివాస్, కొప్పుల లక్ష్మీనరసింహారావు, పేరం మల్లయ్య, దగ్గుబాటి వెంకటేశ్వర్లు, కృష్ణ, నల్లపు రమేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లి గ్రామానికి చెందిన కంఠమహేశ్వరస్వామి దేవాలయం మాజీ చైర్మన్ మారగాని వీరయ్య మృతిచెందగా ఆదివారం పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ అమరగాని వెంకన్న, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నాయకులు సత్యనారాయణ, మారగాని వీరబాబు, హనుమంతరావు ఉన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన



కామేపల్లి: నిరసన తెలుపుతున్న నాయకులు

కామేపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఆదివారం వామపక్ష పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కామేపల్లిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. నాయకులు దుగ్గి కృష్ణ, ఏపూరి లతాదేవి, ఎస్‌వీ.రాకేశ్, బావ్‌సింగ్, బిక్యా, బండి శ్రీను, ముత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను పదవి నుంచి తప్పించాలని సీపీఎం మండల కార్యదర్శి కేవీ.రెడ్డి అన్నారు. ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. రచ్చా నరసింహారావు, గుడవర్తి నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీ, దండా సూర్యానారాయణ, బలుసు ప్రమీలా, కట్టెకోల వెంకన్న, నర్సయ్య, సామాల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేడ్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నాయకులు వాంకు డోత్ దీప్లా నాయక్, బండి నాగేశ్వరావు, దేవ్‌సింగ్, అర్విక ట్ల ప్రేమ్ కుమార్, రామునాయక్, కోటేష్ నాయక్, రామూర్తి నాయక్, చల్లగుండ్ల శ్రీనివాసరావు, సీపీఎం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి, ఆవుల మంగతాయి తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లిలో..



రఘునాథపాలెంలో..

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి

ఖమ్మం సహకారనగర్: విద్యావ్యవస్థలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పీఆర్‌టీయూ తెలంగాణ వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని రామకృష్ణ ఫంక్షన్‌హాలులో పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు కొమ్మినేని అనిల్‌కుమార్ అధ్యక్షతన విద్యారంగంలోని 'సమస్యలు– ప్రభుత్వంచే పరిష్కరించబడే మార్గాలు' అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనను గెలిపిస్తే విద్యా వ్యవస్థలోని సమస్యలు పరిష్కరిస్తానని, త్వరలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. సర్వీస్ రూల్స్ తయారు చేయించి గతంలో ఆగిపోయిన పదోన్నతులు ప్రతీ ఉపాధ్యాయుడికి దక్కే విధంగా కృషి చేస్తానన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ ఇచ్చేలా, మిగిలిపోయిన భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు ఇప్పించేందుకు, ప్రతీ ఏడాది విధిగా బదిలీలు పదోన్నతులు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి ముత్తినేని సురేష్, నాయకులు శిరీష, వీరేంద్ర, ఓం ప్రకాష్, హరి ప్రసాద్, పొట్ల నాగేశ్వరరావు, దుబ్బాకుల శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ప్రచార కమిటీ ఇన్‌చార్జ్ పాయిల్ రమేష్, నాయకులు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, చక్రవర్తులు శ్రీనివాసచారి, సుదర్శనాచారి తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే సమ్మె విరమింపజేయాలి



కేజీబీవీ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థినులు, నాయకులు

ఖమ్మంరూరల్: కస్తూర్బా గాంధీ విద్యాలయ ఉద్యోగులు సమ్మె చేస్తుండటంతో విద్యార్థులకు తరగతుల నిర్వహణ జరగడంలేదని తక్షణమే అధికారులు స్పందించి విద్యార్థులకు తరగతులు బోధించేలా ఏర్పాట్లు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నాయుడుపేటలోని కేజీబీవీ ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు సమ్మెలో ఉండటంతో విద్యార్థులకు తరగతులు జరకగపోవడంతో వార్షిక పరీక్షలు సమీపిస్తుండటంతో విద్యార్థుల తీవ్రంగా నష్టపోయి భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయులతో చర్చలు జరిపి తరగతులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఖిల, అశోక్, శ్రీను, వెంకటేష్, మనీషా, సంధ్య, స్పందన, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ ఆవిష్కరణలు స్ఫూర్తిదాయకం



ఖమ్మం అర్బన్: విద్యార్థినులు వేసిన ముగ్గులు

ఖమ్మం అర్బన్: ప్రపంచాన్ని అబ్బురపరిచిన భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ శాస్త్రీయ ఆవిష్కరణలు అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ యలగందుల రాజశేఖర్ అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మ్యాథ్స్‌డే నగరంలోని ఇందిరానగర్ హైస్కూల్లో ఆదివారం నిర్వహించారు. గణిత భావనలతో రూపొందించిన రంగవల్లులు అందర్నీ ఆకట్టుకున్నాయి. హరిప్రసాద్, నాగశ్రీ, రామనాథం, శాంతి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూఇరాలో..



ఖమ్మం సహకారనగర్: న్యూ ఇరాలో..

ఖమ్మం సహకారనగర్: ప్రముఖ గణిత మేధావి రామానుజన్ జయంతి సందర్భంగా నగరంలోని న్యూ ఇరా పాఠశాలలో మ్యాథ్స్‌డేను నిర్వహించారు. పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరెక్టర్ భూమేశ్వరరావు మాట్లాడుతూ.. గణితంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో మేథమేటిక్స్ వర్కింగ్ మోడళ్లు ప్రదర్శించారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న నాయకులు

ఖమ్మంరూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జే.అంజిని తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికైన సందర్భంగా మండలంలోని గోళ్లపాడులో జరిగిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొక్క శేఖర్‌గౌడ్, యాలాద్రి, బోస్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్విజ్‌లో విద్యార్థుల ప్రతిభ



బహుమతులతో విద్యార్థులు

కామేపల్లి: ఖమ్మం గురుదక్షిణ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఆదివారం నిర్వహించిన 2024–25 జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ పోటీలో కామేపల్లి గీతాంజలి విద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీలో విద్యార్థినులు షేక్ సల్మాఇన్సియ, నాగుబండి లక్ష్మీనరసింహ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఫౌండేషన్ నిర్వాహకులు సైకిళ్లతో పాటుగా సైన్స్ బుక్స్, సర్టిఫికెట్, షీల్డ్ అందించారు. విద్యార్థులను కరస్పాండెంట్ అమిరినేని దయానంద్, గ్రామస్తులు అభినందించారు.

డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



రోడ్లు ఊడుస్తూ నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

ఖమ్మం మామిళ్లగూడెం: సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శాంతియుతంగా సమ్మె చేస్తుంటే జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, 12 రోజుల నుంచి పిల్లలకు చదువు లేకుండా ఇబ్బందులు పడుతుంటే అధికారులు వారితో చర్చించకుండా కాలయాపన చేయటం ఈ సమ్మెకు మూల కారణమని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయమని అడిగితే ఉద్యోగులను రోడ్లమీదకి వచ్చే విధంగా ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు.

రోడ్లు ఊడ్చి నిరసన

ఖమ్మం సహకారనగర్: సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న సమ్మెలో భాగంగా ఆదివారం రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. ఈ సమ్మెకు ప్రజా ఉద్యమాల పోరాట వనిత విమలక్క మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య, జిల్లా అధ్యక్షులు మహబూబ్ పాషా, నాయకులు అనిల్, నిర్మల, విజయలక్ష్మి, ఇస్మాయిల్, కృష్ణ ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.